PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా సంపుటి : 01 సంచిక: 144 09 బుధవారం సెప్టెంబర్ 2026 పేజీలు : 08 వెల:

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

## ప్రధాని మోదీ సభ వేదిక వద్ద
# కలకలం

- నకిలీ పీఎంఓ ఐడీ, గన్‌తో ఇద్దరు అదుపులోకి!
- ఒకరి వద్ద నకిలీ పీఎంఓ ఐడీ కార్డు, మరొకరి వద్ద గన్ గుర్తింపు
- ముంబైలోని అంబానీ కల్చరల్ సెంటర్‌లో ఘటన
- భద్రతా డ్రిల్ నిర్వహిస్తుండగా పట్టుకున్న పోలీసులు
- గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో పాల్గొననున్న ప్రధాని మోదీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్న కార్యక్రమ వేదిక వద్ద కలకలం రేగింది. నకిలీ గుర్తింపు కార్డు, తుపాకీతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామంతో భద్రతా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (ఎన్ఎంఏసీసీ) వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.ప్రధాని మోదీ మంగళవారం సాయంత్రం జరగనున్న 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ (జీఎఫ్ఎఫ్) 2026' ప్రారంభోత్సవానికి హాజరుకావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి పోలీసులు భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తూ డ్రిల్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని విచారించగా, 24 ఏళ్ల రోహన్ పరేఖ్ అనే వ్యక్తి తనను తాను ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) అధికారిగా పరిచయం చేసుకున్నాడు. అతని వద్ద ఉన్న గుర్తింపు కార్డును పరిశీలించగా అది నకిలీదని తేలింది. అదే సమయంలో అతని గన్ మన్ వద్ద ఉన్న తుపాకీని కూడా పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.వెంటనే వారిద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు, తదుపరి దర్యాప్తు నిమిత్తం ఈ కేసును ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. ప్రస్తుతం అధికారులు వారిని ముమ్మరంగా విచారిస్తున్నారు. వారి మొబైల్ ఫోన్లు, గుర్తింపు పత్రాలు, ఇతర సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఆరోపణలు నిర్ధారణ అయిన అనంతరం వారిపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రధాని పర్యటనకు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## సోషల్ మీడియాను ఎంతమంది యాక్టివ్ గా వాడుతున్నారు?: టీడీపీ నేతలను ప్రశ్నించిన లోకేశ్

- సోషల్ మీడియా వినియోగంపై టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాలో తిప్పికొట్టాలని పిలుపు
- ప్రధాని మోదీని, తనను ఉదాహరణగా చూపుతూ నేతలకు దిశానిర్దేశం
- అమరావతి అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశం



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూని కేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంతమంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నతోనే సాంకేతికతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

...మిగతా 2 లో...

## కిలో ఉల్లిగడ్డలు 32 రూపాయలే: మంత్రి నాదెండ్ల మనోహర్

- సామాన్యులకు ఊరట కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు
- కిలో ఉల్లిపాయలు రాయితీపై రూ.32కే అందించాలని నిర్ణయం
- వచ్చే వారం నుంచి 115 రైతు బజార్లలో విక్రయాలు
- చౌకడిపోల్లో కందిపప్పు, పామాయిల్ కూడా అందుబాటులోకి
- బహిరంగ మార్కెట్ కన్నా 30 శాతం తక్కువ ధరకే సరుకులు



ఆంధ్రప్రదేశ్‌లో నిత్యావసరాల ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలకు కూటమి ప్రభుత్వం ఊరట కల్పించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. వంటింటి భారాన్ని తగ్గించే లక్ష్యంతో, కిలో ఉల్లిపాయలను కేవలం రూ. 32కే రాయితీపై అందించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం సోషల్ మీడియా ద్వారా వివరాలు వెల్లడించారు.

...మిగతా 2 లో...

## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ
# భావోద్వేగం...

- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు
- వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ
- పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్



గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొం గిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు.

...మిగతా 2 లో...



## డీఎస్సీలో అక్రమాలు జరిగాయి

- లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి
- వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్

**అమరావతి, సెప్టెంబర్8 (ప్రజా సీమ )**

ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని, దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు.

## చంద్రబాబు అపాయింట్‌మెంట్ కోరిన దస్తగిరి

**అమరావతి, సెప్టెంబర్8 (ప్రజా సీమ )**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరి, ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు మంగళవారం అమరావతికి చేరుకున్నాడు. గత ప్రభుత్వంలో తనను వేధించిన అధికారులే ఇప్పటికీ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎంకు ఒక వినతిపత్రం సమర్పించేందుకు అమరావతి వచ్చినట్టు వెల్లడించాడు. తన భార్య షేక్ షబానాతో కలిసి వచ్చిన దస్తగిరి, సీఎం అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నట్లు మీడియాకు తెలిపాడు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పుడు జగన్ కు తాను నైతిక విలువలు చెప్పాల్సి వస్తోందని, జగన్ ఆ స్థాయికి దిగజతీసుకున్నట్లు నిచేశాడు. అంతేకాకుండా, వివేకా హత్య కేసు, సంబంధిత మనీలాండరిలేకపోతున్నాం. అందుకే మా గోడును సీఎంతో చెప్పుకోవడానికి వచ్చాం" అని దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశాడు. దస్తగిరి భార్య షబానా మాట్లాడుతూ, తాము పులివెందులకు వెళ్లాలంటేనే భయంగా ఉందని కన్నీటిపర్యంతమైంది.

# పిఠాపురం అభివృద్ధికి భారీ ఊతం..!

పాడా పరిధిలో రూ.50 కోట్లకు పరిపాలనా అనుమతులు

**పిఠాపురం (ప్రజా సీమ )**



పిఠాపురం ప్రాంత సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా ) పరిధిలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి తొలి విడతగా రూ. 50 కోట్ల నిధులతో 182 అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. పాడా పరిధిలోని ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మొత్తం 14 ప్రధాన విభాగాల కింద అభివృద్ధి పనులను చేపట్టేందుకు అనుమతులు ఇవ్వడం ద్వారా పిఠాపురం ప్రాంత అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. రోడ్లు, ప్రజా సౌకర్యాలు, మౌలిక వసతులు తదితర రంగాల్లో అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులను వేగవంతంగా చేపట్టడం ద్వారా పిఠాపురం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చెందిన, ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. 2026--27 ఆర్థిక సంవత్సరంలో తొలి విడతగానే రూ. 50 కోట్లకు అనుమతులు రావడం పిఠాపురం అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురం అభివృద్ధికి మరో కీలక అడుగు పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం

**అమరావతి, సెప్టెంబర్8 (ప్రజా సీమ )**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూ నికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంత మంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నిం చారు. ఈ ప్రశ్నతోనే సాంకేతికతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. "సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనిపై చాలా సీరియస్‌గా ఉండాలి" అని లోకేశ్ నేతలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని గుర్తుచేశారు.

# తాతా మధుపై చర్యలు తీసుకునే అధికారం ఉంది కానీ: స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

మంగళవారం మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "బీఆర్ఎస్ హయాంలో మాదిరిగా ఎవరినీ అకస్మాత్తుగా సస్పెండ్ చేయబోమని, ఈ వ్యవహారాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలోనే పరిష్కరిస్తాం" అని ప్రసాద్ కుమార్ వెల్లడించారు. ఈ వివాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా క్షమాపణ చెప్పాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు. ప్రతి అసెంబ్లీ సమావేశానికి ముందు సభకు హాజరుకావాలని తాను వ్యక్తిగతంగా కేసీఆర్‌ను కోరుతూనే ఉన్నానని ఆయన గుర్తుచేశారు. అసెంబ్లీలో మహిళా సభ్యుల పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించారన్న ఆరోపణలపైనా స్పీకర్ స్పందించారు. విచారణలో పోలీసుల తప్పిదం ఉన్నట్లు తేలితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, నేటి సభా కార్యక్రమాలకు తాను అధ్యక్షత వహించడం లేదని, ప్యానెల్ స్పీకర్ కడియం శ్రీహరి సభను నిర్వహిస్తారని గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

# స్పీకర్‌ను బెదిరించే హక్కు హరీశ్‌రావుకు ఎవరిచ్చారు..?

స్పీకర్‌పై జరిగిన దూషణల వ్యవహారంలో సదరు నేతలు ఏం మాట్లాడారో వీడియో ఫుటేజీల్లో అత్యంత స్పష్టంగా రికార్డై కనిపిస్తోందని తేల్చిచెప్పారు. మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన సంఘటనలను ప్రభుత్వం, స్పీకర్ పక్కన పెట్టేస్తున్నారన్న బీఆర్ఎస్ విమర్శలను శ్రీధర్ బాబు పూర్తిగా కొట్టిపారేశారు. మహిళా ఎమ్మెల్యేల అంశంపై సమగ్ర నివేదిక సమర్పించాలని శాసనసభాపతి స్వయంగా ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. అయితే మహిళా ఎమ్మెల్యేల అంశాన్ని చూపిస్తూ, అదే సమయంలో స్పీకర్‌ను నేరుగా అవమానించిన అత్యంత తీవ్రమైన పరిణామాన్ని అసలు పట్టించుకోవద్దని ప్రతిపక్ష నేతలు మాట్లాడటం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. అత్యున్నతమైన స్పీకర్ వ్యవస్థపై దాడి జరిగిన వ్యవహారాన్ని పక్కన పెట్టాలని కోరడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ఆయన, చట్టసభ నిబంధనలకు కట్టుబడి బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గోపాల్ రావుపేట రైతు వేదికలో వరి సాగులో రైతులకు సాంకేతిక అవగాహన:

రామడుగు: (ప్రజా సీమ )

రామడుగు మండలం గోపాలరావుపేట రైతువేదిక లో వ్యవసాయ శాఖ మరియు ఆత్మ ఆధ్వర్యం లో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ ఆధారిత శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా డా.పి. మధుకర్ రావు సమన్వయకర్త ఉ అధిపతి టీఆర్వికే కరీంనగర్ వారు మాట్లాడుతూ వరి సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు సాంకేతిక అవగాహన కల్పించారు. ముఖ్యంగా కలుపు యాజమాన్యం నీటి యాజమాన్యం పోషక యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ (ఐపీఎం) సమగ్ర పోషక యాజమాన్యం (ఐఎన్ఎం)సమగ్ర తెగుళ్ల యాజమాన్యం (ఐడిఎం)సమగ్ర పంట యాజమాన్యం (ఐసీఎం)పద్ధతులను రైతులకు క్లుప్తంగా వివరించారు. పంట దిగుబడిని పెంచడం వనరులను సమర్థవంతంగా వినియోగించడం సుస్థిర వరి సాగును ప్రోత్సహించేందుకు ఈ సాంకేతిక పద్ధతులను రైతులు అవలంబించాలని వారు సూచించారు. యాసంగిలో దుక్కి దున్నకుండా వరి కొయ్యకాలులో మొక్కజొన్న పంట సాగు గురించి ప్రతీ రైతు కనీసం తను తినే ఆహారాన్ని పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం లో పండించుకోవాలని అందులోని మెళకువలు పద్ధతులను వివరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు సన్నరకాలు సాగు చేసిన రైతులు ఈ నెల 10 వ తేదీ లోపు సీడ్ డీలర్ వద్ద విత్తనాలు తెచ్చు కున్నట్లయితే డీలర్ వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఒకసారి డీలర్ ని సంప్రదించి సరిచూసుకోవాలని ఒకవేళ రైతులు డీలర్ వద్ద కాకుండా స్వంత విత్తనం ఇతర రైతుల నుండి లేక పరిశోధన స్థానాలనుండి(కెవికె, పొలాస,కూనారం) తీసుకువచ్చిన వారు స్వీయ ధ్రువీకరణ పత్రం తో ఏఈఓని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ఈ నెల 10 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని ఇది ప్రతీ రైతు బాధ్యత అని లేని యెడల 500/-బోనస్ వర్తించదని మండల వ్యవసాయ అధికారిని ప్రభావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రావుపేట సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి ఆత్మ బిటియం శ్రీమతి బి.స్రవంతి ఏఈఓ టి.అనంతరాజ్ ఏటిఎం సుమాంజలి రైతులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ప్రధాని మోదీ సైతం తన సందేశాలను సెల్ఫీ వీడియోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారం వంటి అంశాలపై సెల్ఫీ వీడియోలు తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచానని తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత నేతలపై ఉందని అన్నారు. ప్రతిపక్షాల తీరుపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం పని కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమేనని, వారి దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు తమ నాయకుడు 'జగన్ మావిగన్' అంటే గుడ్డిగా సమర్థిస్తున్నారని, కానీ టీడీపీ అలా కాకుండా వాస్తవాలతో ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# వాట్సాప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు.. పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి: ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఏటా రూ.1000 కోట్ల ఆదాయం వదులుకుంటున్నామని చంద్రబాబు గుర్తుచేశారు. ఎక్కడైనా ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిపోతే కఠినంగా అడ్డుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసి, నకిలీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇప్పుడు మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకొచ్చామని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో అవకతవకలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టండి..ప్రభుత్వంపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలను వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలను ఆన్‌లైన్‌లోనే అందిస్తున్నామని, క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రమైన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గాల్లోని దీర్ఘకాలిక సమస్యలను సుమోటోగా స్వీకరించి పరిష్కరించాలని, తద్వారా ఎమ్మెల్యేలకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పట్ల మానవత్వంతో స్పందిస్తే సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, 2027 మార్చి నాటికి భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. 'సంజీవని' ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని, గత మూడేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తుచేశారు. గత సమావేశంలో ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలను సమీక్షించి, 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన 616 అభివృద్ధి పనులను మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

# మెట్ పల్లి లో ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ వేడుకలు

(ప్రజా సీమ )

మెట్ పల్లి ఖాది హనుమాన్ మందిరంలో అరవై రెండవ విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్యానంద ఆశ్రమం శ్రీ విశోఖ తీర్థ స్వామి హాజరై ప్రసంగిస్తూ, 'ధర్మో రక్షతి రక్షితః' ధర్మాన్ని మనం ఆచరిస్తే ఆ ధర్మం మనల్ని రక్షిస్తుంది. ప్రతి ఒక్కరూ ధర్మరక్షణకు కంకణ బద్ధులై ముందుండాలని వారు కోరారు. వినాయక నవరాత్రులలో భక్తి పాటలు, భజనలు చేయాలని, అశ్లీల పాటలకు తావు ఇవ్వద్దని వారు కోరారు. విశ్వహిందూ పరిషత్ ను 1964 వ సంవత్సరమున శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ద్వితీయ సర్ సంఘచాలక్ పరమ పూజనీయ శ్రీ మాధవరావు సదాశివరావు గోల్ వర్కర్ (శ్రీ గురూజీ) స్థాపించారు. ఈ కార్యక్రమంలో గోనే భూమయ్య , విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా ధర్మచార్య సంపర్క్ ప్రముఖ్ మద్రి భాస్కర్, గుంటుక గంగాధర్, ముక్క నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం...

మొదటిపేజీ తరువాయి

"ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# డీఎస్సీలో అక్రమాలు జరిగాయి

మొదటిపేజీ తరువాయి

విజిలెన్స్ విచారణ జరుగుతోందని అధికారులు చెప్పారని... దీని అర్థం డీఎస్సీలో అక్రమాలు జరిగాయని చెప్పడమే అని అన్నారు. విజిలెన్స్ పేరుతో కాలయాపన చేయకుండా ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీసేందుకు సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ కోటా కింద కేటాయించిన 382 ఉద్యోగాలను ఎవరికి ఇచ్చారో పూర్తి వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని, నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని మార్గాని భరత్ నిలదీశారు. జూడో అసోసియేషన్ ఛైర్మన్‌గా ఉన్న లోకేశ్ తోడల్లుడు శ్రీభరత్ పైనా ఆరోపణలు చేస్తూ... పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ అక్రమాలు జరిగాయని విమర్శించారు. అసెంబ్లీని, ప్రజలను పచ్చి అబద్ధాలతో తప్పుదోవ పట్టించిన లోకేశ్ కి జగన్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. "లోకేశ్ ఎమ్మెల్యే కాకముందే నేను ఎంపీగా గెలిచాను. డీఎస్సీ అక్రమాలపై లోకేశ్ తో ఎక్కడైనా చర్చకు నేను సిద్ధం. కరకట్ట నివాసమైనా, హైదరాబాద్ ఇల్లయినా తేదీ, సమయం ఆయనే ప్రకటించాలి" అని బహిరంగ సవాల్ విసిరారు.

# సోషల్ మీడియాను ఎంతమంది యాక్టివ్ గా వాడుతున్నారు?: టీడీపీ నేతలను ప్రశ్నించిన లోకేశ్

మొదటిపేజీ తరువాయి

"సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనిపై చాలా సీరియస్‌గా ఉండాలి" అని లోకేశ్ నేతలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ప్రధాని మోదీ సైతం తన సందేశాలను సెల్ఫీ వీడియోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారం వంటి అంశాలపై సెల్ఫీ వీడియోలు తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచానని తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత నేతలపై ఉందని అన్నారు. ప్రతిపక్షాల తీరుపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం పని కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమేనని, వారి దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు తమ నాయకుడు 'జగన్ మావిగన్' అంటే గుడ్డిగా సమర్థిస్తున్నారని, కానీ టీడీపీ అలా కాకుండా వాస్తవాలతో ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# కిలో ఉల్లిగడ్డలు 32 రూపాయలే: మంత్రి నాదెండ్ల మనోహర్

మొదటిపేజీ తరువాయి

వచ్చే వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్లు, ప్రత్యేక మొబైల్ కౌంటర్ల ద్వారా ఈ రాయితీ ఉల్లిపాయల విక్రయాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఉల్లితో పాటు, చౌకధరల దుకాణాల (రేషన్ డిపోలు) ద్వారా రాయితీపై కందిపప్పు, పామాయిల్ కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్ ధరలతో పోలిస్తే దాదాపు 30 శాతం తక్కువ ధరకే నాణ్యమైన సరుకులను ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు.

# డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం చేస్తున్నది

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

అమరావతి, సెప్టెంబర్8 (ప్రజా సీమ )

టీడీపీ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్నది 100 శాతం దుష్ప్రచారమేనని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ ఈ తరహా డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపిందని ఆయన ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేయడంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో తమ ఓటు బ్యాంకుకు నష్టం జరుగుతుందనే భయం వైసీపీని వెంటాడుతోందని బోడే ప్రసాద్ అన్నారు. అందుకే ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ భుజానికెత్తుకున్నారని విమర్శించారు. డీఎస్సీలో మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై కూడా అక్రమాలు జరిగాయంటూ ఒక పత్రికను అడ్డుపెట్టుకుని విష ప్రచారం చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన నియోజకవర్గంలోని ఇద్దరు అక్కాచెల్లెళ్ల ఉదంతాన్ని ఆయన ఉదహరించారు. సొంత ఇల్లు కూడా లేక అద్దె ఇంట్లో ఉంటున్న ఆ యువతులు కష్టపడి చదివి డీఎస్సీలో ఉద్యోగాలు సాధించారని, వారిలో ఒకరు 2019లో కేవలం ఒక్క మార్కు తేడాతో ఉద్యోగం కోల్పోయారని తెలిపారు. ఐదేళ్ల తర్వాత వారి కల నెరవేరితే, వారి మెరిట్‌ను కూడా ప్రశ్నిస్తూ వైసీపీ నేతలు అవమానించడం బాధాకరమన్నారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు గతంలో యువత జీవితాలతో ఆడుకున్నారని ఆరోపించారు. గతంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో చేసిన తరహాలోనే ఇప్పుడు డీఎస్సీ అభ్యర్థులపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# సంపాదకీయం

## పెరుగుతున్న సైబర్ మోసాలు

నేటి కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఎదో ఒకచోట ఎదో ఒక రకంగా వినియోగదారులు, ప్రజలు సైబర్ దాడులకు గుర్రై మోసపోతూనే ఉన్నారు. తాజాగా.. మెటా సంస్థకు చెందిన ఇన్‌స్టాగ్రామ్‌లో కొందరు మోసగాళ్లు ఇతరుల పోస్టులపై కావాలనే తప్పుడు కాపీరైట్ ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ తర్వాత వాటిని వెనక్కి తీసుకోవాలంటే డబ్బులు ఇవ్వాలంటూ బెదిరిస్తున్నారు. పదేపదే ఇలాంటి ఫిర్యాదులు వస్తే తమ ఖాతాలు శాశ్వతంగా బ్లాక్ అవుతాయనే భయంతో యూజర్లు వాళ్లు అడిగినంత ఇచ్చుకుంటున్నారు. 15 లక్షల మంది ఫాలోవర్లు ఉన్న ఒక ఇన్‌స్టాగ్రామ్ యూజర్, తన ఖాతాను కాపాడుకోవడానికి ఒక మోసగాడికి 50 డాలర్లు (రూ. 4700) చెల్లించినట్లు బీబీసీకి తెలిపారు. మెటా అప్పీల్ ప్రక్రియకు వారాల సమయం పడుతుందని, ఆ ప్రాసెస్‌లో వెళ్తే తనకు గతంలో వేల రూపాయల ఆదాయం పోయిందని ఆయన అన్నారు. "ఈ పరిస్థితి బాధితులకు ఎంత ఇబ్బందిగా ఉంటుందో మాకు అర్థమవుతోంది, ఇలాంటివి జరగకుండా నిరోధించేలానే మా వ్యవస్థలను తీర్చిదిద్దాం" అని మెటా ప్రతినిధి వివరించారు. "మా విచారణ తర్వాత, సదరు కంటెంట్‌ను మళ్లీ యథాస్థితికి తెచ్చాం. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ఖాతాలకు అదనపు భద్రతను కూడా కల్పించాం" అని తెలిపారు. కానీ, ఏది నిజమైన ఫిర్యాదో, ఏది నకిలీదో గుర్తించడంలో మెటా పనితీరు పేలవంగా ఉందని క్రియేటర్లు అంటున్నారు. నెలవారీ ఫీజు చెల్లించే క్రియేటర్ల అప్పీళ్లకు తప్ప, సాధారణ యూజర్ల ఫిర్యాదులకు సంస్థ త్వరగా స్పందించడం లేదని వారు బీబీసీతో చెప్పారు. 'లాస్ట్ ఇన్ టైమ్ హిస్టరీ' అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీ పాత చారిత్రక చిత్రాలను పోస్ట్ చేస్తూ ఉంటుంది. దీనికి 15 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. దీనిని నడిపే ఓలి ( పూర్తి పేరు చెప్పడానికి ఇష్టపడలేదు), తాను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్న చిత్రాలను లేదా హక్కుదారుల అనుమతి ఉన్నవాటినే పోస్ట్ చేస్తున్నచ్చిన వెంటనే మెటా వాటి వాస్తవాన్ని చెక్ చేయదు. కాబట్టి ఎవరి ఖాతాపైనెసేజ్‌లను బీబీసీ కూడా పరిశీలించింది. ఇన్‌స్టాగ్రామ్ తాత్కాలికంగాంది కాబట్టి, వేగంగా పనైపోతుందనే ఉద్దేశంతోనే తాను "చివరి ప్రయత్నంగా" డబ్బు కట్టానని ఓలి అన్నారు. కానీ డబ్బు ఇచ్చిన వెంటనే మళ్లీ అతనికి కాపీరైటటనే మళ్లీ వాళ్లు అదే పని చేయడం మనకు ఎంతో నరకంగా అనిపిస్తుంది" అన్నారు. కాపీరైట్ దావాలు ఎక్కువగా రావడంతో ఓలి ఖాతాకు మానిటైజేషను చాలా మంది ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు కూడా ఇలాంటి అనుభవాలనే పంచుకున్నారు. "క్రియేటర్ల కోసమే తాము ఉన్నామని మెటా పైకి చెబుతున్నప్పటికీ, ఈ ప్రాసెస్‌లో వాళ్లు కనీస సాయం కూడా చేయలేదు. పైగా కస్టమర్ సపోర్ట్ కోసం డబ్బులు కట్టమంటారు" అని 'మోర్బిడ్ క్యూరియాసిటీ' పేజీని రన్ చేస్తున్న అభిన్ టామ్ సెబాస్టియన్ అన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 'బ్లూ టిక్' (వెరిఫైడ్) కావడానికి మెటా నెలవారీ ఫీజు వసూలు చేస్తుంది, దీనివల్ల లైవ్ చాట్ ద్వారా 24 గంటలూ కస్టమర్ సపోర్ట్ దొరుకుతుంది. "నాకు రావాల్సిన అత్యంత కీలకమైన బ్రాండ్ కాంట్రాక్ట్‌లు వేరే క్రియేటర్ చేతికి వెళ్లిపోవడంతో నేను కోలుకోలేని దెబ్బ తిన్నాను. ఇలాంటివి మళ్లీ జరగవని చెప్పి మెటా నుంచి నాకు ఎలాంటి భరోసా గానీ సపోర్ట్ గానీ దొరకలేదు" అని సెబాస్టియన్ అన్నారు. కాగా, అసలైన కాపీరైట్ హక్కుదారులు లేదా వాళ్లు నియమించుకున్న ప్రతినిధులు మాత్రమే కాపీరైట్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేయగలరని ఇన్‌స్టాగ్రామ్ చెబుతోంది. బాధితులు నేరుగా ఆ హక్కుదారులనే సంప్రదించాలని సూచిస్తోంది. ఎదైనమైనా ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఏలినోవా పై అవగాహన డిస్కషన్ లో వర్మ

పిఠాపురం (ప్రజా సీమ )



చంద్రబాబు నాయుడు దూరదృష్టి వలన నీటి యాజమాన్యం పై ఉన్న అవగాహన వలన ఏలినోవా పరిస్థితులు మనకి ఎఫెక్ట్ కాకుండా ఏలేరు ఆయకట్టు కింద ఉన్న ఐదు నియోజకవర్గాలు ముఖ్యంగా టైల్ ఎండ్ పిఠాపురం తో సహా పిఠాపురం రైతులు సాధించిన పురుషోత్తపట్నంతో సుమారు లక్ష ఎగరాలకి తొలకరి పంట పండించే విధంగా నీటి యాజమాన్యం చంద్రబాబు నాయుడు చేయడం జరిగింది. దీంతోపాటు లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ నుంచి గోదావరి నీళ్లు అనకాపల్లి వరకు తీసుకెళ్లి అక్కడ రైతులకి కాపాడడం జరిగిందిఎలినోవా ప్రభావం దాల్వా పంటకి లేకుండా ఉండడానికి మనం కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది వాటిలో ముఖ్యంగా గొలుసు కట్టి చెరువు లు ఏదైతే అని నియోజకవర్గాల్లో ఉన్నాయో ఆ చెరువున్ని కూడా నింపి మధుములు లాక్ చేయవలసిన అవసరం ఉందని చెప్పి తెలియజేయడం జరిగింది.ముందు జాగ్రత్తగా వచ్చి వేసవికి ఈ చెరువుల్లో పూడికలు తీయకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకుని నీటిని నింపి వ్యవసాయానికి ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ చర్చలో వర్మ తెలియజేయడం జరిగింది.

# మిట్స్ యూనివర్సిటీలో ఏఐ,అంతరిక్ష సాంకేతికతలపై వర్క్‌షాప్





- హాజరైన ప్రముఖ శాస్త్రవేత్తలు,అధ్యాపకులు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు ఏఐ,అంతరిక్ష సాంకేతికతలతో వాతావరణ మార్పులు,సహజ వనరుల పర్యవేక్షణ అనే అంశంపై రెండు రోజుల సైన్స్ అకాడమీస్ వర్క్‌షాప్‌ను ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్,బెంగళూరు, ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ,న్యూఢిల్లీ,నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్,ప్రయాగ్‌రాజ్ వారి సహ కారంతో నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఐఎస్‌సి బెంగళూరు,సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ డి.నగేష్ కుమార్,బెంగళూరు ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ కందుల వి.సుబ్రహ్మణ్యం మరియు తమిళనాడుకు చెందిన ఆర్ 4 ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్,బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ సుభాష్ ఆర్.కుప్పుస్వామి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ డి.నగేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని రిజర్వాయర్ల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్,డీప్ లెర్నింగ్ సాంకేతికతల ప్రాధాన్యతను వివరించారు.ఏఐ ఆధారిత మోడళ్ల ద్వారా వరదలు,నీటి కొరత వంటి పరిస్థితులను ముందుగానే అంచనా వేసి నీటి నిలువ,విడుదల,సాగునీటి సరఫరా,తాగునీటి నిర్వహణ,వరద నియంత్రణ వంటి అంశాల్లో సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవచ్చునన్నారు .రియల్ టైమ్ సెన్సార్ డేటా,శాటిలైట్ సమాచారం,వాతావరణ అంచనాలను ఏఐతో అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్‌లో స్మార్ట్ వాటర్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలను అభివృద్ధి చేయవచ్చని తెలిపారు.ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ కందుల వి.సుబ్రహ్మణ్యం మరియు ఆంధ్రప్రదేశ్ (గాదంకి),ఎన్.ఏ.ఆర్.ఎల్ సైంటిస్ట్ డాక్టర్ జ్యోతి నారాయణ్ భాటేలు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,ఎర్త్ అబ్జర్వేషన్ మరియు క్లైమేట్ మానిటరింగ్ మధ్య ఉన్న సంబంధాన్ని వివరించారు.శాటిలైట్ చిత్రాలు,రిమోట్ సెన్సింగ్ డేటా మరియు ఇతర భౌగోళిక సమాచారాన్ని ఏఐ ఆధారిత మోడళ్లతో విశ్లేషించడం ద్వారా భూమిపై జరుగుతున్న పర్యావరణ మార్పులను వేగంగా గుర్తించవచ్చని తెలిపారు.అదేవిధంగా సుబాష్ పి.కుప్పుసామి మాట్లాడుతూ భారతదేశ అంతరిక్ష రంగంలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలు,స్పేస్ బిజినెస్,అంతరిక్ష రంగంలో ఉన్నత విద్య,ఉద్యోగ మరియు కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ సంధ్య,శాయిాజ్ అహమ్మద్,ఆర్.ఉష,జి.నితిన్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

## - మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచనలు

## - బసినికొండ-1, కొండామర్రిపల్లి సచివాలయాలు ఆకస్మిక తనిఖీ

మదనపల్లె (ప్రజా సీమ) :



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచించారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అమలుకు సంబంధించి బసినకొండ-1,కొండమర్రిపల్లి గ్రామ సచివాలయాలను (స్వర్ణ వార్డు మరియు స్వర్ణ గ్రామ సచివాలయాలు) మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో పెన్షన్ లబ్ధిదారులు మరియు ప్రజలతో మాట్లాడి పథక ప్రయోజనాలను పొందడంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు,ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే సేవలందించడం మరియు ఫిర్యాదుల పరిష్కార విధానం యొక్క పనితీరును సమీక్షించారు. సంబంధిత సచివాలయ సిబ్బందికి,వచ్చిన దరఖాస్తుల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని,ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్య మరియు రిమార్కులను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని మరియు సమర్థవంతమైన పర్యవేక్షణ మరియు పారదర్శకత కోసం అన్ని సంబంధిత రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రస్తుతం నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం సూచనలు జారీ చేసిందని,అర్హులైన వారిని గుర్తించి పథకం పారదర్శకంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు

# మూలపేటలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పిఠాపురం (ప్రజా సీమ )



కొత్తపల్లి మండలం మూలపేట గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ( ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మూలపేట జనసేన పార్టీ ఇన్‌చార్జి రామిశెట్టి రాంబాబు మాట్లాడుతూ, అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడం ఎంతో ఉపయోగకరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో కంబాల రాంబాబు, వాసుపల్లి ఉప్పాకు, కాకాడ శ్రీనివాస్, మెరుగు రాజారావు, రావిశెట్టి కొండయ్య, సిద్ధి సత్యనారాయణ, సిద్ధి మురళి, ముప్పిడి అప్పయ్యమ్మ (ఎక్స్‌ఎంపీటీసీ), పేరూరి నాగేశ్వరరావు, జల్లా శివాజీ, ఈసరపు దుర్గతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా "జై జనసేన.. జై పవన్ కళ్యాణ్.. జై తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్.. జై రావు అక్షయ్" అంటూ జనసేన నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.

# గౌని వెంకటరమణ మృతి వైఎస్సార్‌సీపీ తీరని లోటు

## - నివాళులర్పించిన నిస్సార్ అహ్మద్,పార్టీ ప్రముఖులు





మదనపల్లె (ప్రజా సీమ) :

మండలంలోని కొత్తవారిపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్,సీనియర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని వెంకటరమణ మృతి చెందిన విషయం తెలుసుకుని వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మదనపల్లె మండలం,గౌడసానివారిపల్లెలోని ఆయన స్వగృహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్,మాజీ శాసన సభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ శాసనమండలి సభ్యులు బి.నరేష్ కుమార్ రెడ్డి తదితరులు వెళ్లి వెంకటరమణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌని వెంకటరమణ ప్రజలతో మమేకమై పనిచేసిన సీనియర్ నాయకుడిగా,కొత్తవారిపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్‌గా ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు.పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ఆయన మరణం పార్టీకి,స్థానిక ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. వెంకటరమ ఆత్మకు శాంతి చేకూరాలని ,ఆయన కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,నరసింహులు,శంకర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి నాగార్జున నాయుడు,మాలెపాడు చలపతి,మాజీ సర్పంచ్ బుడ్డయ్య,ఎంపిటిసి సుధాకర,పాలె రెడ్డెప్ప,వై.వెంకటరమణ,జి.భాస్కర్ రెడ్డి,జి.శంకర్ రెడ్డి,యర్రం రెడ్డి,కె.మోహన,శంకర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# రాజంపేట మున్సిపల్ చైర్మన్ రేసులో డాక్టర్ నవీన్ కుమార్

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం.. అవకాశం కల్పించాలని విజ్ఞప్తి

రాజంపేట (ప్రజా సీమ):

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజంపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ప్రముఖ దంత వైద్యులు, టీడీపీ నాయకుడు డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా కొనసాగుతున్నానని, పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఎన్నికల సమయంలో రాజంపేట నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల సమన్వయంలో కీలకంగా వ్యవహరిస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటున్నట్లు పేర్కొన్నారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీలో ఉన్నత విద్యను అభ్యసించిన తాను రాజంపేటలో ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందిస్తున్నానని తెలిపారు. అలాగే లయన్స్ క్లబ్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తదితర సంస్థలతో కలిసి అనేక ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నట్లు వివరించారు. పార్టీ కోసం తాను చేస్తున్న సేవలను, ప్రజల్లో తనకు ఉన్న పరిచయాన్ని గుర్తించి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తే భారీ మెజారిటీతో విజయం సాధించి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని డాక్టర్ నవీన్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.





# రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం

## తహసీల్దార్ విజయ్ కుమార్

సిద్దవటం(ప్రజా సీమ)

రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని సిద్దవటం తహసీల్దార్ విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని మూలపల్లి గ్రామంలో మంగళవారం 4వ విడత రీసర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 1905 బ్రిటిష్ హయాంలో సర్వే జరిగిందన్నారు. సర్వే చేయకపోవడంతో రాష్ట్రంలో భూ సమస్యలు పెరిగాయన్నారు. గతంలో విస్తీర్ణం చూడకుండానే రైతులు 5 ఎకరాల పైకి అని డాక్యుమెంట్లను రాసుకుని భూములు రిజిస్ట్రేషన్ చేయించుకునేవారన్నారు. వారు ఎంత భూమి కొనగోలు చేసుకున్నారో వారికి విస్తీర్ణం తెలియక భూ సమస్యలు పెరిగిపోయాయన్నారు. అప్పటి నుంచి 120 సంవత్సరాల తర్వాత భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రీసర్వే ను నిర్వహించడం జరుగుతుందన్నారు. మూలపల్లి గ్రామం 4వ విడత రీసర్వేకు ఎంపికైందన్నారు. అక్టోబర్ నుంచి రీసర్వే మొదలవుతుందని రీసర్వే పూర్తయ్యాక రైతుల భూములకు సంబంధించిన వివరాలతో బార్ కోడ్ ఉన్న పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని వల్ల రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో. టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి ఈమండల సర్వేయర్ జ్యోషి రాజు, వీఆర్వో గౌస్ బాషా, రైతులు పాల్గొన్నారు. వీఆర్ఏ లు పాల్గొన్నారు



# సిఎం చంద్రబాబుకు జిల్లాపై కక్ష ఎందుకు?

## - కొప్పర్తి పారిశ్రామిక సాంకేతిక శిక్షణ కేంద్రం ఏర్పాటు ఎప్పుడు!

వేంపల్లె ప్రజాసీమ:



ఏపి సిఎం చంద్రబాబుకు కడప జిల్లాపై కక్ష ఎందుకు? అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఏర్పాటు చేస్తోందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం 6 నెలల లోపల కేంద్ర ప్రభుత్వం విశాఖ, చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 13వ షెడ్యూల్ లో స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. ఆలస్యమైన ఆ ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో 2003, డిసెంబర్ 4న కేంద్ర ప్రభుత్వం కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక వాడలో రూ. 250 కోట్లు అంచనా వ్యయంతో పారిశ్రామిక సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేసిందన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం ఈ కేంద్రాన్ని కడప జిల్లా కొప్పర్తి నుండి అమరావతికి మారుస్తూ 2024 సెప్టెంబర్ 24న జీఓ 56 జారీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం కడప జిల్లాకు, రాయలసీమకు తీరని అన్యాయం చేయాలని ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. దీనిపై రాయలసీమ ప్రాంతం నుంచి, ప్రత్యేకించి కడప జిల్లా నుంచి ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్ర నిరసన తెలియజేశాయని వెల్లడించారు. ప్రజా స్పందనకు భయపడి కొప్పర్తిలోనే సాంకేతిక శిక్షణ కేంద్రం ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. రెండేళ్లైనా ఇప్పటికీ ఆ ప్రయత్నం చేయలేదని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. శిక్షణ కేంద్రాన్ని మళ్లీ అమరావతికి తరలిస్తారేమో అనుమానం ప్రజలకు కలుగుతోందన్నారు. అనుమానం నివృత్తి చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి త్వరలో సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని కొప్పర్తిలో ప్రారంభించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంతో రైతులకు అవగాహన

## - వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించినట్లు వేంపల్లె మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం మండలంలోని అల్లిరెడ్డిపల్లి, వేంపల్లె పరిసర గ్రామాల్లో రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. చౌడు భూముల్లో వరి పైరు ఎదుగుదల తగ్గడం, పిలకలు తగ్గడం, కొనలు ఎర్రబారడం వంటి సమస్యలు వస్తున్నందున ఎకరాకు 150-1000 కిలోల జిప్సం( చౌడు భూమిని బట్టి జిప్సం మోతాదు)వాడాలని సూచించారు. జింక్ లోపం నివారణకు జింక్ ను దుక్కిలో 20 కేజీ / 1 ఎకరాకు వేయాలన్నారు. ఎల్ నినో ప్రభావం కారణంగా భూమిలో ఉన్న లవణాల వాళ్ళ కూడా పంట ఎదుగుదల తగ్గే అవకాశం ఉందన్నారు. పొడి వాతావరణం కారణంగా నల్లి ఉధృతి పెరిగిందని, నివారణకు స్పైరోమెసిఫెన్ 1 మి.లీ./లీటర్ నీటికి చొప్పున వినియోగించాలని సూచించారు. ప్రతి రైతు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని, పంట నమోదు తప్పనిసరిగా చేయించు కోవాలని తెలిపారు. తక్కువ నీటితో ఆరుతడి పంటలు సాగు చేయడంతో పాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని సూచించారు.




ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది మంజుల, రెడ్డివాణి, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కార్యక్రమాల అమలుపై డీఎల్‌డీఓ గంగాభవాని సమీక్ష





పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి డీఎల్‌డీఓ గంగాభవాని మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు, ఏఓ శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులతో కలిసి మండలంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కులాల వారీగా నిర్వహిస్తున్న గ్రామసభలు, ఓటరు జాబితాల పరిశీలనను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితాల్లో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు ఎల్నీలోని ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెత్త నుంచి సంపద సృష్టించాలిగ్రామాల్లో సేకరించే తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించి ప్రతి పంచాయతీలో వర్మీ కంపోస్ట్ తయారీని ప్రోత్సహించాలని గంగాభవాని సూచించారు. సేంద్రియ ఎరువుల తయారీ ద్వారా చెత్తను సంపదగా మార్చి రైతులకు అందుబాటు లోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పుత్తనవారిపల్లెలోని వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని పరిశీలించి నాణ్యమైన ఎరువు ఉత్పత్తిపై సూచనలు చేశారు.పీవీజీ పల్లి పంచాయతీ రికార్డుల తనిఖపీవీజీ పల్లి గ్రామపం చాయతీలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపై విచారణలో భాగంగానే రికార్డుల తనిఖీ చేపట్టినట్లు వెల్లడించారు.ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారంజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహించి, పీజీఆర్ఎస్, ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారమైతే ప్రజలు ఉన్నతాధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్, ప్రవీణ్, కిరణ్, లక్ష్మి, మౌనిక లక్ష్మీ కళ తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్,డ్రగ్ అబ్యూస్‌పై ఆదిత్యలో అవగాహన






మదనపల్లె (ప్రజా సీమ) :

విద్యార్థుల్లో ర్యాగింగ్,మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, సురక్షితమైన,ఆరోగ్యకరమైన మరియు క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మదనపల్లెలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ మరియు డ్రగ్ అబ్యూస్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కళాశాల ఆడిటోరియం 001లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మదనపల్లె డీఎస్పీ ఎం.బుచ్చిరాజు,తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.కళా వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెడ్ కానిస్టేబుల్ డి.జి రామమూర్తి కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది సరదా లేదా సీనియర్లు - జూనియర్ల మధ్య పరిచయం పెంచుకునే మార్గం కాదని,విద్యార్థుల మానసిక ఆరోగ్యం,ఆత్మవిశ్వాసం మరియు విద్యా ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపే తీవ్రమైన చర్య అని వివరించారు. విద్యార్థులు పరస్పరం గౌరవించుకుంటూ స్నేహభావంతో మెలగాలని సూచించారు. డీఎస్పీ ఎం.బుచ్చిరాజు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలను గౌరవిస్తూ క్రమశిక్షణతో వ్యవహరించాలని,ర్యాగింగ్ వంటి చర్యలకు పూర్తిగా దూరంగా ఉండి తమ విద్యా మరియు కెరీర్ లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు.ప్రతి విద్యార్థి సురక్షితమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా సహకరించాలని తెలిపారు. అనంతరం సీఐ కె.కళా వెంకటరమణ విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే సామాజిక, మానసిక మరియు విద్యాపరమైన పరిణామాలను వివరించారు. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలని,వేధింపులకు పాల్పడకుండా పరస్పర గౌరవంతో వ్యవహరించాలని సూచించారు. ఇందులో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై కూడా విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ విద్యార్థుల ఆరోగ్యం,ఆలోచనా విధానం,చదువు, కుటుంబ సంబంధాలు మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పోలీసు అధికారులు వివరించారు. హెడ్ కానిస్టేబుల్ డి.జి. రామమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చెడు స్నేహాలు,ఒత్తిడి లేదా ఆసక్తి కారణంగా మాదకద్రవ్యాలవైపు ఆకర్షితులు కావద్దని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువతలో అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,విద్యార్థులు తమ స్నేహితులు మరియు సమాజంలో కూడా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కళాశాల డైరెక్టర్ ఎం.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారి భద్రత,క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసం మరియు నైతిక విలువలకు కళాశాల అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కళాశాలలో ర్యాగింగ్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని,ప్రతి విద్యార్థి పరస్పర గౌరవం,సహకారం మరియు సోదరభావంతో వ్యవహరించాలని సూచించారు .విద్యార్థులు విద్యలో రాణించడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు .కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యల మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన మరియు అనుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పించడం కళాశాల ప్రధాన బాధ్యతల్లో ఒకటని తెలిపారు. ర్యాగింగ్,మాదకద్రవ్యాల వినియోగం వంటి సామాజిక సమస్యలను అరికట్టేందుకు మేనేజ్‌మెంట్,అధ్యాపకులు మరియు విద్యార్థులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల మేనేజ్‌మెంట్ విద్యార్థుల భద్రత మరియు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,క్యాంపస్‌లో జీరో టాలేరన్స్ టూ ర్యాగింగ్ విధానాన్ని అమలు చేస్తూ విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోలీసు అధికారులు విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి యాంటీ ర్యాగింగ్ నిబంధనలు,ర్యాగింగ్ వల్ల కలిగే పరిణామాలు,మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు మరియు యువతపై వాటి ప్రభావం వంటి అంశాలపై వివరించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు డీఎస్పీ ఎం.బుచ్చిరాజు,సీఐ కె.కళా వెంకటరమణ మరియు హెడ్ కానిస్టేబుల్ డి.జి.రామమూర్తి సమాధానాలు అందించారు. ర్యాగింగ్ లేదా డ్రగ్ అబ్యూస్‌కు సంబంధించిన ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధులు,డైరెక్టర్ ఎం.రామలింగారెడ్డి ,ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యల,సీఎస్ఈ (ఏఐ) విభాగాధిపతి మరియు ఏటీసీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎం.రోషిణి,ఇతర విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ర్యాగింగ్ మరియు మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా గట్టి అవగాహన ఏర్పడింది. విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండటం, డ్రగ్స్‌కు నో చెప్పడం ,క్రమశిక్షణతో చదువుకోవడం మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం కోసం ప్రతిజ్ఞ చేశారు. ర్యాగింగ్‌కు నో చెప్పాలి,డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి,ఆరోగ్యకరమైన జీవితం ఎంచుకోవాలి,ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలనే సందేశంతో అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పేదల సొంతింటి కలను సాకారం దిశగా కూటమి ప్రభుత్వం

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

**వేంపల్లె ప్రజాసీమ:**

దేశంలోని పేదల సొంతింటి కలను సాకారం దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో ముందుకెళ్తుందని వెల్లడించారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అర్హులైన ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ సహాయానికి దూరం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత ఉండాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయం అందించాలని కోరారు. సొంతింటి కల నెరవేరితే ఏ పార్టీ విజయం కాదని, భారతదేశ విజయం అవుతుందన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ సంకల్పానికి పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం చక్కటి ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరెడ్డి, పుష్పలత, రవి యాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంపై అవగాహన

## - ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధ్యార్థలకు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ వెల్లడించారు. మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అక్షరాస్యత ప్రతి ఒక్కరి హక్కు అని, వందశాతం అక్షరాస్యత తోనే సమాజ అభివృద్ధి సాధ్యమన్నారు. చదువు వల్లే వ్యక్తిగత అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అనంతరం నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి విధ్యార్థి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాజీయ బేగం, ఎన్ఎస్ఎస్ అధికారులు జనార్ధన్, కుమార్ రాజా, అధ్యాపకులు హరిత, మసూద్, పీడీ తేజేంద్ర, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.




# జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

## - మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాల సేకరణ

## - జనసేన పార్టీ పార్లమెంట్ సహాయ బృందం సభ్యుడు దాసరి రవిశంకర్

**వేంపల్లె ప్రజాసీమ:**

పులివెందుల పట్టణంలోని జనసేన గ్యారేజ్‌లో స్థానిక ఎన్నికల కోఆర్డినేటర్ జనసేన పార్టీ కడప పార్లమెంట్ సహాయ బృందం సభ్యుడు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకులతో చర్చించారు. ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేయనున్న అభ్యర్థుల వివరాలను సేకరించినట్లు దాసరి రవిశంకర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరపున బలమైన అభ్యర్థులను గుర్తించి, వారితో సమన్వయంతో ముందుకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. పట్టణంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు జగదీష్, భరత్ రెడ్డి, ఉమర్, ప్రసాద్, బాబావల్లి, హితేష్, ఫరూక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

## - మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

**వేంపల్లె ప్రజాసీమ:**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. మంగళవారం తాళ్లపల్లి పిహెచ్సి లో ఆశా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. దోమకాటు ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, దోమతెరల వినియోగం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం తదితర ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు.




# శాంతి భద్రత పరిరక్షణకు సహకరించాలి

## మండల ఎస్సై పి,హారిక

**సిద్ధవటం ప్రజా సీమ**



శాంతి భద్రత లను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై హారిక తెలిపారు, మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆమె మంగళవారం మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించేందుకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎలాంటి గొడవలు వివాదాలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసులకు సహకరించాలని సూచించారు మహిళలపై జరిగే నేరాల విచారణ మహిళల భద్రత వేధింపుల నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ హారిక పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# కార్మికుల పిఎఫ్, జీతాలు చెల్లించాలి

## - పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ లో ఉన్న 30 నెలల పిఎఫ్ నిధులు, 3 నెలల వేతన జీతాలు, ఆరు నెలల అరియర్స్ చెల్లించాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసి బాదుల్లా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తమ సమస్యల పరిష్కారానికి నిరసనగా పంచాయతీ కార్యాలయం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ గతేడాది అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల వేతనాలు ఇదిగో ఇప్పుడు ఇస్తాం.. అప్పుడు ఇస్తామని కాలయాపన చేస్తూ వేదనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఆరునెలల అరియర్స్ నిధులు అధికారులు చేసిన తప్పిదాలకు కార్మికులు బలి కావాల్సి వస్తుందన్నారు. అలాగే 30 నెలల పిఎఫ్ నిధులు కార్మికుల ఖాతాల్లో ఎందుకు జమ చేయడం లేదని ప్రశ్నించారు. స్వర్ణ గ్రామ పంచాయతీ ఆన్లైన్ అని పేరు చెబుతూ కార్మికుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ కార్మికుల ఆగ్రహాన్ని గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డా. టి. శ్రీనివాస్‌కు ఘన సన్మానం!

**పుంగనూరు ప్రజా సీమ :**

పట్టణంలోని శుభారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డా. టి. శ్రీనివాస్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు--2026 అందుకున్న సందర్భంగా అంబేద్కర్ భవన్ బృంద సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు శ్రేయోభిలాషులు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు ఎన్. రెడ్డెప్ప విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ డా. శ్రీనివాస్ విద్యారంగంలో చేస్తున్న సేవలను, విద్యార్థుల అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని, సమాజం పట్ల ఆయనకున్న బాధ్యతను అభినందిస్తూ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పుంగనూరు ప్రాంతానికి గర్వకారణం అన్నారు . ఈ కార్యక్రమంలో సుమిత్ర, రమణ, మునస్వామి , టి.వి. రమణ, గోపాల్ స, రాజేశ్వరి, , సుమాల తదితరులు పాల్గొన్నారు .



# చైర్మన్ నాగూర్ మీరా ని మర్యాదపూర్వకంగా కలిసిన స్టేట్ డైరెక్టర్స్

## స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు

**సిద్ధవటం (ప్రజా సీమ)**

విజయవాడ లో ఏపీ స్టేట్ నూరు భాష అండ్ దూదేకుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగూర్ మీరా ని మంగళవారం ఉదయం స్టేట్ డైరెక్టర్స్ మర్యాదపూర్వకంగా కలిసి కార్పొరేషన్ యొక్క విధివిధానాల గురించి చర్చించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ రిజిస్ట్రేషన్ త్వరలో పూర్తి అవుతుందని తొందరగానే కార్పొరేషన్ మీటింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు, హుస్సేన్ సాహెబ్, సిద్దయ్య పెద్ద పీరు బాబు, తదితరులు పాల్గొన్నారు





# పంటల నమోదు తప్పనిసరి

## వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి

**సిద్ధవటం ప్రజా సీమ**

రైతులు సాగుచేసిన పంటలను తప్పనిసరిగా నమోదు చేయించి ఫార్మర్ ఐడి పొందాలని రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి సూచించారు మండలంలోని,టక్కోలు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి పొందాలని పంటలు సాగుచేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు పంటలు నమోదు కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తించవని రైతుల పంటల నమోదు పూర్తిచేయాలని రైతు సేవ సిబ్బందికి సూచించారు ఏలినినో పరిస్థితుల గురించి రైతులకు వివరించారు సాగుచేసిన వరి పొలాలను పరిశీలించి పొలాల్లో అక్కడక్కడ జింకు లోపాన్ని గమనించామని జింకు లోపం నివారణకు 1 లీటర్, నీటిని 2 గ్రాముల చిలేటెడ్ జింకును రైతులు పొలాల్లో పిచికారి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి, విస్తరణ అధికారి ప్రభాకర్ రెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందాలి- అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

**చిట్వేలి ప్రజాసీమ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య మరియు ఇతర పెన్షన్లను అందించాలని రాజుగుంట మాజీ సర్పంచ్ మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గుత్తి నరసింహ , మండల అధికారుల కు విన్నపించారు. ముఖ్యంగా అర్హులైన లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది సహకరించి ప్రభుత్వం ఇచ్చిన గడువును ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ విషయమై మండలాధికారులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి త్వరతగతిన కొత్త పెన్షన్ల ఆన్లైన్ విధానాన్ని అనుసరించి పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసులు, డిప్యూటీ ఎండిఓ అనిల్ , జనసేన నాయకులు మాదాసు నరసింహ, టిడిపి నాయకులు శివప్రసాద్ రాజు, బొంతల శివ నాగేశ్వరరావు, మహేష్ రెడ్డి, ఆదినారాయణ, యానాది రాజు మరియు ఎన్డీఏ కూటిమ నాయకులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# పరిశ్రమల ఖాళీ స్థలాలు హరిత వనాలుగా మారాలి

--స్థానిక వృక్ష జాతులతో గ్రీన్‌బెల్ట్ విస్తరణకు ప్రాధాన్యం

--మియావాకి పద్ధతిలో దట్టమైన వనాల అభివృద్ధి

--నాటిన మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక దృష్టి

--దివిస్ ల్యాబొరేటరీస్‌లో గ్రీన్‌బెల్ట్, ప్లాంటేషన్‌పై ఏపీ గ్రీన్ చైర్మన్ నాగబాబు సమీక్ష





కాకినాడ జిల్లా, (ప్రజా సీమ )

పరిశ్రమలు తమ పరిధిలోని ఖాళీ స్థలాలను దశలవారీగా హరిత వనాలుగా మార్చాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ శ్రీ కొణిదల నాగబాబు సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు పరిశ్రమలు గ్రీన్‌బెల్ట్‌ను మరింత విస్తరించాలని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా పెరిగే వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇస్తూ దట్టమైన పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. మంగళవారం కాకినాడ జిల్లా తొండంగి మండలం ఒంటిమామిడి గ్రామంలోని దివిస్ ల్యాబొరేటరీస్‌ను నాగబాబు సందర్శించారు. పరిశ్రమ ప్రాంగణంలో కొనసాగుతున్న గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి, ప్లాంటేషన్ కార్యక్రమాలను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరిశ్రమలో ఇప్పటికే అభివృద్ధి చేసిన హరిత ప్రాంతాలతో పాటు భవిష్యత్‌లో గ్రీన్‌బెల్ట్‌ను విస్తరించేందుకు అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యాలు, ఉద్యోగులు సమష్టి బాధ్యతతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. పెద్దగా పెరిగే స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇచ్చి మొక్కలు నాటాలని, అనుకూలమైన ప్రతి ప్రాంతంలో మియావాకి పద్ధతిలో దట్టమైన వనాలను అభివృద్ధి చేయాలని సూచించారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటి సంరక్షణ, మనుగడపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్పష్టం చేశారు.

**25,150 మొక్కల నాటకం**

దివిస్ ల్యాబొరేటరీస్ పరిశ్రమ ప్రాంగణంలో ఇప్పటి వరకు వివిధ జాతులకు చెందిన 25,150 మొక్కలు నాటినట్లు పరిశ్రమ ప్రతినిధులు నాగబాబుకు వివరించారు. గ్రీన్‌బెల్ట్‌ను మరింత విస్తరించేందుకు భవిష్యత్‌లో చేపట్టనున్న ప్రణాళికలను కూడా ఆయనకు వివరించారు. అనంతరం దివిస్ ల్యాబొరేటరీస్‌కు చెందిన 100 మందికి పైగా ఉద్యోగులతో కలిసి నాగబాబు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో ఉద్యోగులు చురుకుగా పాల్గొనడాన్ని ఆయన అభినందించారు. పరిశ్రమల్లో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు.

**సీఎస్ఆర్ కార్యక్రమాలపై వివరణ**

అనంతరం దివిస్ ల్యాబొరేటరీస్ ప్రతినిధులు పరిశ్రమ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సీఎస్ఆర్ కార్యక్రమాలపై నాగబాబుకు వివరాలు అందించారు. పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవల కోసం కేటాయిస్తున్న సీఎస్ఆర్ నిధులు, వాటి వినియోగంతో పాటు వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును వివరించారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి పరిశ్రమ తన పరిధిలో సాధ్యమైనంత మేర హరిత ప్రాంతాన్ని పెంచేందుకు కృషి చేయాలని నాగబాబు సూచించారు.

# గొల్లప్రోలులో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం






-న్యాయ సాక్షరతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని "ప్రజలు, పర్యావరణం, సుసంపన్నత కోసం న్యాయ సాక్షరత" అనే అంశంపై గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 12వ ఏడీజే కోర్టు ప్యానల్ న్యాయవాది మద్రి సత్యవతి ముఖ్య అతిథిగా హాజరై ప్రజల హక్కులు, బాధ్యతలు, అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్యానల్ లెవల్ వాలంటీర్ మొండి సూరిబాబు మాట్లాడుతూ ప్రజలకు, పర్యావరణానికి సంబంధించిన హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారి వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు, కార్మికులు, బాలలు, వృద్ధులు, వినియోగదారుల హక్కులతో పాటు న్యాయ పరిరక్షణకు సంబంధించిన అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో న్యాయవాది మద్రి సత్యవతి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేశారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి పాపారావు, వెంకటేశ్వరరావు, సీఆర్ఎంటీ ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 2027 నాటికి జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం

- అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం వేళ అధికారుల స్పష్టం

- వయోజన విద్యశాఖ ఆధ్వర్యంలో మానవహారం,ర్యాలీ






మదనపల్లె (ప్రజా సీమ) :

సెప్టెంబర్ 2027 నాటికి జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంఎల్ఎల్ ఆసుపత్రి వెనుక వైపు ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు మానవహారం,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో తాజ్ మస్రూర్,ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,డిఆర్ డిఏ ఏపీఎం ఖిజర్ ఖాన్,మెప్మా సిఎంఎం మధుసూదన్ రెడ్డి,పాఠశాల ప్రదానోపాధ్యయుడు శంకర్,వయోజన విద్య నోడల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,సూపర్వైజర్లు రాజా, బాలకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,గుణకర్ రెడ్డిలు పాల్గొన్నారు. 15-59 మధ్య వయస్సు గల డ్వామా,డిఆర్ డిఏ,మెప్మా శాఖల నందు గ్రూపు సభ్యులలో గల నిరక్షరాస్యులను గుర్తించి గ్రూపులలోని అక్షరాస్యులనే వాలంటీర్ టీచర్లుగా ఎంపిక చేసి 100 గంటలు ప్రాథమిక ,డిజిటల్ క్లాసులు,ఆడియో, వీడియాల ద్వారా అక్షరాస్యతను కల్పిస్తుందని తెలిపారు. గతంలో రాష్ట్ర అక్షరాస్యత 73 శాతం నుండి 2025-26న వయోజన విద్యాశాఖకు 25 లక్షల లక్ష్యాన్ని నిర్దేశించి 95 శాతం ఉత్తీర్ణత సాధించి 83 శాతానికి చేరిందన్నారు. మన జిల్లాలో 2025-26లో 72,549 మందిని అక్షరాస్యులుగా చేయడం జరిగిందని వయోజన విద్య నోడల్ ఆఫీసర్ తెలిపారు. 2026-27కు గాను 66,618 మంది లక్ష్యాన్ని ఇచ్చారని,వీరిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన అక్షర ఆంధ్ర యాప్ ద్వారా వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో రిజిస్ట్రేషన్ పూర్తయిందని తెలిపారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ ఆవశ్యకతను తెలియజేసి ర్యాలీ,మానవహారం నిర్వహించి అక్షర ప్రతిజ్ఞ చేయించారు. అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలు మరియు వ్యాసరచన పోటీలలో విజేతలకు అతిథులు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడమే లక్ష్యం

- టిడిపి మండల ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి

- సంక్షేమ పాలనపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

వేంపల్లె ప్రజాసీమ:

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె మండల టిడిపి ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కీలక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికీ సామాజిక పెన్షన్ అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులకు దిశా నిర్దేశాలను సూచించారు. అలాగే టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏపి సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ.. పేదల పక్షపాతిగా నిలుస్తోందన్నారు. స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జిల్లా ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరబద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యాసిన్, నాయకులు బాలకృష్ణారెడ్డి, జబిబుల్లా, తక్కెల షరీఫ్, బాబు, గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో అన్నమయ్య జిల్లాకు పతకాల పంట

- పలు విభాగాల్లో మొత్తం 21 పతకాలు కైవసం

- విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లె (ప్రజా సీమ) :

రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 4 వరకు జరిగిన 1వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్--2026 పోటీల్లో అన్నమయ్య జిల్లా పోలీసులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కర్నూలు రేంజ్ తరపున ప్రాతినిధ్యం వహించిన అన్నమయ్య జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది తమ సత్తాచాటి మొత్తం 21 పతకాలను కొల్లగొట్టారు. ఈ ఘన విజయం సాధించిన క్రీడాకారుల బృందం మంగళవారం మదనపల్లెలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని మర్యాదపూర్వకంగా కలిశారు. విజేతలను ఎస్పీ స్వయంగా అభినందించి,పతకాలతో ఘనంగా సత్కరించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్వయంగా టెన్నిస్ డబుల్స్ విభాగంలో అద్భుత ఆటతీరును ప్రదర్శించి రన్నరప్‌గా నిలిచి సిల్వర్ మెడల్ (రజతం) సాధించి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. మొత్తం పతకాలు 21లో స్వర్ణ పతకాలు 7,రజత పతకాలు 8,కాంస్య పతకాలు 6 ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ వృత్తి నిరంతర ఒత్తిడితో కూడుకున్నదని,క్రీడల ద్వారా ఆ ఒత్తిడిని సమర్థవంతంగా అధిగమించవచ్చునన్నారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలన్నారు. క్రీడలు మానసిక ప్రశాంతతను,శారీరక దృఢత్వాన్ని అందిస్తాయి. రాష్ట్రస్థాయి పోటీల్లో 21 పతకాలు సాధించడం అన్నమయ్య జిల్లాకు గర్వకారణం. భవిష్యత్తులో కూడా క్రీడల్లో రాణించే ప్రతిభావంతులను జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న నాయకులు

రైల్వే కోడూరు,ప్రజా సీమ;

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం యానాధిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మల్లు సుబ్బరామిరెడ్డి( రెడ్డయ్య రెడ్డి) ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, రైల్వే కోడూరు న్యూ కృష్ణానగర్ ఎంపీటీసీ నూక మహేశ్వర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి పల్లి ఎక్స్ సర్పంచ్ బై శంకర్ రెడ్డి కౌలూరి సుబ్రహ్మణ్యం రెడ్డి కౌలూరు శ్రీనివాసరెడ్డి నూక సురేందర్ రెడ్డి చింత రెడ్డయ్య రెడ్డి శ్రీరాములు శీను రమణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి దక్కిన విశిష్ట గౌరవం

- మాస్టర్ మురళికి ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ బ్రూస్ లీ పురస్కారం

- పలు అవార్డులను కైవసం చేసుకున్న విద్యార్థులు

మదనపల్లె (ప్రజా సీమ) :

హైదరాబాద్ మహానగరంలో అమెచ్యూర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అవార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర్ సింగ్,మాస్టర్ కేశవ్ గౌడ్ నిర్వహించిన గ్లోబల్ ఎక్సలెన్స్ ఐకాన్ అవార్డ్స్-2026 కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ అవార్డుల కార్యక్రమానికి గబ్బర్ సింగ్ సాయిబాబా,శివం శివరాత్రి,సంజయ్ దువ్వూరి,చైల్డ్ ఆర్టిస్ట్ సోనాలి నాథ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అవార్డులను ప్రదానం చేశారు.ఇందులో భాగంగా మదనపల్లెకు చెందిన లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ మురళికి ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నేషనల్ బ్రూస్ లీ పురస్కారం లభించింది.మార్షల్ ఆర్ట్స్ రంగంలో ఆయన చేస్తున్న సేవలు,విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు.అదేవిధంగా లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన 8 సంవత్సరాల వయస్సు గల బ్రౌన్ బెల్ట్ కరాటే విద్యార్థిని కె.హారికకు బుద్ధ పురస్కారం లభించింది.అదేవిధంగా కె.హారిక (బుద్ధ పురస్కారం),కె.మోక్షిత్ (కరాటే స్టార్ కిడ్ అవార్డు)కె.ధనుష్ (కరాటే స్టార్ కిడ్ అవార్డు),సి.పృథ్విక్ నందన్ (కరాటే స్టార్ కిడ్ అవార్డు),సి.విశాల్ వర్షల్ (కరాటే స్టార్ కిడ్ అవార్డు)లు కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ సీనియర్ మాస్టర్స్,సినీ నటులు,నిర్వాహకులు మాస్టర్ మురళికి,విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.మాస్టర్ మురళి మార్గదర్శకత్వంలో లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.మదనపల్లి ఖ్యాతిని హైదరాబాద్ వేదికగా చాటిచెప్పిన లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.



# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

- మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

వేంపల్లె ప్రజాసీమ:

స్థానిక మెయిన్ బజార్ లోని ఆంజనేయ స్వామికి మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని పాపాఘ్నినది ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి ఎద్దుల కొండ్రాయునికి నాలుగు శనివారాల పాటు రూ. 76 వేలతో ప్రత్యేకమైన పుల అలంకరణ చేయించారు. అలాగే మంగళవారం ఆంజనేయ స్వామికి రూ. 7 వేలతో ప్రత్యేక అలంకరణ చేయించి, స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు.



# కొత్త బోయినపల్లి లో స్వచ్ఛత పక్వాడ

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 15 రోజుల స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే భారతి, ఉపాధ్యా యులు ఎం ఓబులేసు,రాజయ్య,పి. శ్రీరాము లు, ప్రశాంత్, ప్రణవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బాలబాలిక లకు తమ ప్రసంగాల ద్వారా పారిశుధ్య కార్యక్రమం పై అవగాహన కల్పించారు.పాఠశాల ఆవరణం లో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు.




# సెప్టెంబర్ 8,2023 ఏపీ చరిత్రలో చీకటి రోజు

- వైకాపా పతనానికి నాంది పలికిన చంద్రబాబు అరెస్ట్

- రాష్ట్రంలో నాడు విధ్వంసం,నేడు అభివృద్ధి వికాసం

- తెలుగుదేశం సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ వ్యాఖ్యలు

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సెప్టెంబర్ 8,2023 ఓ చీకటి రోజు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు.మంగళవారం నిమ్మనపల్లి కూడలిలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అరాచకాలు,దౌర్జన్యాలతో రాష్ట్రంలో భయానక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.అందులో భాగంగానే నంద్యాల పర్యటనలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అకారణంగా అరెస్టు చేసి రాజమండ్రి జైలులో 53 రోజులు ఉంచాలన్నారు.దీనిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాజమండ్రి జైలుకెళ్లి చంద్రబాబు నాయుడుని పరామర్శించి ఏపీని వైసిపి విముక్త రాష్ట్రంగా చేయాలని సంకల్పించారన్నారు.చంద్రబాబు నిర్దోషిగా బయటకి వచ్చిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశమై కూటమి ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించారన్నారని కొనియాడారు.అప్పటి పరిస్థితులను గమనించిన రాష్ట్ర ప్రజలు 2024లో జరిగిన ఎన్నికలలో కూటమికి 164 స్థానాల్లో విజయాన్ని అందించి వైసిపి పతనాన్ని శాసించారన్నారు.గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విధానాలతో ఏపీ అన్ని రంగాల్లో వెనుకంజ వేసిందన్నారు.ముఖ్యంగా పరిశ్రమలు తీసుకురావడంలో,సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో విఫలమయ్యారన్నారు .అదేవిధంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలతోపాటు సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ఘనత వైసిపిదేనన్నారు. అనంతపురంలోని కియా పరిశ్రమ ప్రతినిధులను ఆ పార్టీ నేతలు బెదిరించారని,గల్లా వారి పరిశ్రమలు చెన్నైకి తరలిపోవడానికి కారకులయ్యారని విమర్శించారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు. హంద్రీ-నీవా జలాలతోపాటు వెలిగొండ ప్రాజెక్టు జలాలతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతోందన్నారు.ప్రస్తుతం కదిరి నియోజకవర్గం చెర్లోపల్లి నుండి మదనపల్లికి జలాలు వచ్చాయని ఎమ్మెల్యే



షాజహాన్ బాషా చొరవతో నియోజకవర్గంలోనే అన్ని చెరువులను పూర్తిస్థాయిలో నింపడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పరిశ్రమలు,పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. కావున దివ్యాంగులు,వితంతువుల ,వృద్ధులు,ఒంటరి మహిళలు వంటి విభాగాలలో అర్హులైన వారు సెప్టెంబర్ 14లోపు అవసరమైన ధ్రువపత్రాలతో ఆయా సచివాలయాల పరిధిలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.నాడు వైసిపి పాలనలో రాష్ట్రంలో విధ్వంసకర పరిస్థితులు చోటు చేసుకోగా నేడు కూటమి పాలనలో అభివృద్ధి,సంక్షేమం వికసిస్తోందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

# చేబ్రోలులో జిల్లా వ్యవసాయ అధికారి సుడిగాలి పర్యటన





-ప్రత్తి--మల్బరీ పంటల పరిశీలన.. రైతులకు పలు సూచనలు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామం లో జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు మంగళవారం చేబ్రోలు గ్రామంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రత్తి, మల్బరీ పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంటల సాగు, ఎదురవుతున్న సమస్యలపై రైతుల నుంచి వివరాలు తెలుసుకుని పలు సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా పట్టు రైతులు తమ సమస్యలను జిల్లా వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్తి పంటకు వినియోగించే పురుగు మందుల ప్రభావం మల్బరీ తోటలపై పడటంతో పట్టు పురుగులకు హాని కలుగుతోందని, ఫలితంగా పట్టుపురుగులు పట్టుగూడు కట్టడం లేదని తెలిపారు. దీనివల్ల పట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు.ప్రత్తి, మల్బరీ తోటలను జోన్ పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు తెలిపారు. ఈ అంశంపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

**కౌలు రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన**

కౌలు రైతులు, సీసీఆర్సీ కార్డు కలిగిన రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. బుధవారం నుంచి వారం రోజుల పాటు ప్రతి రైతు సేవా కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. అర్హత ఉన్న రైతులకు వారి సమీపంలోని బ్యాంకుల ద్వారా రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి, మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ, సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ బి. గీతారాణి, పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త ఇ. భువనేశ్వరి, రైతు సేవా కేంద్రం సిబ్బంది పైల రాజా, పుట్ట ఉదయ్‌కుమార్, ఇతర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# హెచ్‌డీసీ కాలనీలో ఇంటింటికీ తెలుగుదేశం.

## ప్రజల సమస్యలపై టీడీపీ ఆరా

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి సూచనలతో పుల్లంపేట మండలం జాగువారిపల్లి పంచాయతీ పరిధిలోని హెచ్‌డీసీ కాలనీలో 'ఇంటింటికి తెలుగుదేశం' డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పుల్లంపేట మండల టీడీపీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలపై వినతులు స్వీకరించారు. మంచి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి అభివృద్ధికి సహకరించాలని టీడీపీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులువెంకటసుబ్బయ్య యాదవ్,



వత్తలూరు మధు, సిద్దవటం సుబ్రహ్మణ్యం, మేకా అజయ్ వెంకట్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో టీడీపీ సీనియర్ నేత విద్యాసాగర్ మృతి

- నివాళులర్పించిన గుండ్లపల్లి యోగేశ్వర్ బాబు (పెదబాబు)

మదనపల్లి (ప్రజా సీమ) :

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శ్రీరామ విద్యాసాగర్ అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో మదనపల్లి పట్టణంలో విషాద ఛాయలు అలముకున్నాయి.ఆయన మృతి పట్ల టీడీపీ నాయకులు,కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శ్రీరామ్ విద్యాసాగర్ పార్థివదేహానికి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు సోదరుడు గుండ్లపల్లి యోగేశ్వర్ బాబు (పెద్దబాబు) ఘన నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.విద్యాసాగర్ లాంటి నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు.ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలన్నారు.విద్యాసాగర్ కుటుంబానికి టీడీపీ శ్రేణులు అండగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెహబూబ్ ఖాన్,ప్రభు కురబ గౌడ్,సీనియర్ నాయకులు చెంద్రాయుడు,రాటకొండ మధుబాబు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# చిరంజీవి 'కాకా'లో అనస్వర రాజన్

## ఎంబీబీఎస్ స్టూడెంట్‌గా ఫస్ట్ లుక్ అదిరింది



మలయాళం ఇండస్ట్రీలో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయిక అనస్వర రాజన్ ఇప్పుడు తెలుగులో వరుస అవకాశాలతో బిజీగా మారుతోంది. ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు దగ్గరవుతున్న ఈ మలయాళీ బ్యూటీ.. తాజాగా మరో తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టాలీవుడ్‌లో ఆమె జోరు మరింత పెరిగినట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం అనస్వర రాజన్ చేతిలో ఉన్న ప్రాజెక్టుల్లో 'కాకా' మాత్రం ఆమె కెరీర్‌లోనే అత్యంత కీలకమైన చిత్రంగా నిలవనుంది. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో అనస్వర ఓ కీలకమైన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో ఆమె పోషిస్తున్న పాత్రపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది.అనస్వర రాజన్ పుట్టినరోజు సందర్భంగా 'కాకా' చిత్రబృందం ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో అనస్వరను ఎంబీబీఎస్ విద్యార్థిని అమ్ములుగా పరిచయం చేశారు. చాలా సహజమైన, హోమ్లీ లుక్‌లో కనిపిస్తున్న ఆమె ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సాధారణ గ్లామర్ లుక్‌కు భిన్నంగా.. ఓ మెడికల్ స్టూడెంట్‌గా అనస్వరను చూపించడం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె పాత్ర సినిమాకు కథాపరంగా ఎంత ముఖ్యమో పోస్టర్‌లోనే హింట్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా అనస్వర వెనుక భాగంలో నీడలా కనిపిస్తున్న చిరంజీవి పాత్ర.. ఈ సినిమాలో వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై ఆసక్తిని పెంచుతోంది.'కాకా' సినిమాలో అనస్వర రాజన్ చిరంజీవి కూతురు 'అమ్ములు' పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. తండ్రి-కూతుళ్ల అనుబంధం సినిమాకు కీలకమైన ఎమోషనల్ పాయింట్‌గా ఉండే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఫస్ట్ లుక్‌లో చిరంజీవిని నేరుగా చూపించకుండా ఆయన నీడను మాత్రమే హైలైట్ చేయడం ద్వారా.. అమ్ములు జీవితంలో ఆయన పాత్ర ఎంత కీలకమో చెప్పే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. దీంతో సినిమాలో అనస్వర పాత్ర కేవలం గ్లామర్ కోసమే కాకుండా కథలో బలమైన ప్రాధాన్యత కలిగి ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మలయాళ సినిమాలతో కెరీర్ ప్రారంభించిన అనస్వర రాజన్.. ఇప్పుడు టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను దక్కించుకుంటోంది. ఇప్పటికే ఆమె నటించిన తెలుగు చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంటుండగా.. తాజాగా 'అంతా రాములోరు చూసుకుంటారు' చిత్రానికి కూడా సైన్ చేసింది.దీంతో తెలుగులో ఆమె చేయబోయే సినిమాల సంఖ్య నాలుగుకు చేరినట్లు తెలుస్తోంది. అయితే వీటిలో 'కాకా' మాత్రం భారీ స్టార్ హీరోతో కలిసి నటిస్తున్న కారణంగా ఆమె కెరీర్‌కు మరింత కీలకంగా మారనుంది.మెగాస్టార్ చిరంజీవి వంటి సీనియర్ స్టార్‌తో కలిసి నటించే అవకాశం రావడం అనస్వరకు పెద్ద ప్లస్‌గా మారనుంది. ముఖ్యంగా తండ్రి-కూతుళ్ల బంధం చుట్టూ కథనం సాగితే.. ఆమె నటనకు మంచి స్కోప్ ఉండే అవకాశం ఉంది.

# ఢిల్లీకి వీడ్కోలు.. జాతీయ చలనచిత్ర అవార్డుల వేదికలో కీలక మార్పు

జాతీయ చలనచిత్ర అవార్డుల (నేషనల్ ఫిలిం అవార్డ్స్) ప్రదానోత్సవలా విషయంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దశాబ్దాలుగా ఎన్సీఆర్ పరిధిలోని ఢిల్లీకే పరిమితమైన ఈ వేడుకను ఇకపై ప్రతి సంవత్సరం దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని చాటేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం సెప్టెంబర్ 22న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాంతం) నిర్వహించనున్నారు. ఇప్పటివరకు ఈ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రదానం చేసేవారనే సాంప్రదాయానికి దీనితో తెరపడింది. ఈ ఏడాది జూలైలో ప్రకటించిన 72వ జాతీయ చలనచిత్ర అవార్డులలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా 'ఆర్టికల్ 370' నిలవగా, ఉత్తమ నటిగా యామీ గౌతమ్ ఎంపికయ్యారు. అలాగే మమ్ముట్టి, కార్తీక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటుడు అవార్డులను గెలుచుకున్నారు. నాన్-ఫీచర్ విభాగంలో 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ -- ఏక్ కా ప్రతీక్' చిత్రానికి గాను ఆనంద్ ఎల్ రాయ్ ఉత్తమ దర్శకత్వ పురస్కారాన్ని దక్కించుకున్నారు. సెప్టెంబర్ 22న గుజరాత్‌లో జరగనున్న ఈ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా పాల్గొని విజేతలకు అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# బ్రిటిష్ కాలం నాటి సాహస యాత్ర: విజయ్ దేవరకొండ 'రణబాలి' టీజర్ అప్‌డేట్




రౌడీ హీరో విజయ్ దేవరకొండ, ట్యాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించారు. సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చేలా రూపొందించిన ఈ చిత్ర టీజర్‌ను సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం 4:05 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా వెల్లడించింది. ది లెజెండ్ ఆఫ్ ది కర్సడ్ ల్యాండ్ రైజెస్ అనే క్యాప్షన్‌తో వస్తున్న ఈ అప్‌డేట్ ప్రస్తుతం నెట్టింట విశేషంగా వైరల్ అవుతోంది.1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ కాలం నాటి వాస్తవిక చారిత్రక సంఘటనలు, అణచివేతకు వ్యతిరేకంగా సాగే పోరాటం నేపథ్యంలో ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈ పాన్-ఇండియా చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న నటిస్తుండగా, ప్రముఖ హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి టి-సిరీస్ సమర్పిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్స్ అజయ్-అతుల్ అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఈ భారీ పీరియడ్ డ్రామాను దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ఖరారు చేశారు.

# ప్రభాస్ 'ఫౌజీ' షూటింగ్‌లో విష పురుగు కుట్టిందా .. అసలు నిజం బయటపెట్టిన నటుడు రాజేష్ శర్మ





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, 'సీతా రామం' ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఫౌజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. వైవిధ్యమైన కథ, ప్రభాస్ లుక్, హను రాఘవపూడి టేకింగ్ కారణంగా ఈ సినిమాపై మొదటి నుంచే పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. అయితే కొన్ని నెలల క్రితం 'ఫౌజీ' షూటింగ్ సమయంలో బాలీవుడ్ నటుడు రాజేష్ శర్మ అనారోగ్యానికి గురైనట్లు వార్తలు రావడం అప్పట్లో తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ పూర్తయిన తర్వాత ఆయనను ఓ విషపురుగు కుట్టిందని, దాని కారణంగా తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరారని ప్రచారం జరిగింది.అయితే ఈ వార్తల్లో నిజం లేదని తాజాగా రాజేష్ శర్మ స్వయంగా క్లారిటీ ఇచ్చారు. తన అనారోగ్యానికి 'ఫౌజీ' షూటింగ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో 'ఫౌజీ' షూటింగ్ సందర్భంగా దట్టమైన చెట్ల మధ్య టెక్నీషియన్లతో రాజేష్ శర్మ మాట్లాడుతున్న సమయంలో ఆయనను ఓ కీటకం కుట్టిందని అప్పట్లో బెంగాలీ నటి సుదీప ఛటర్జీ వెల్లడించినట్లు వార్తలు వచ్చాయి.ఆ సమయంలో పెద్దగా ఇబ్బంది అనిపించకపోవడంతో రాజేష్ శర్మ దానిని పట్టించుకోలేదని ప్రచారం జరిగింది. అయితే షూటింగ్ పూర్తయిన కొన్ని గంటల తర్వాత ఆయన కాలిలో తీవ్రమైన నొప్పి మొదలైందని, అనంతరం కోల్‌కతాకు వెళ్తున్న సమయంలో విమానంలో తీవ్ర జ్వరం వచ్చిందని వార్తలు వచ్చాయి.పరిస్థితి విషమించడంతో కోల్‌కతాలోని ఓ ఆసుపత్రిలో ఆయనను చేర్పించినట్లు కూడా ప్రచారం జరిగింది. దీంతో 'ఫౌజీ' షూటింగ్‌లో విషపురుగు కుట్టడం వల్లే రాజేష్ శర్మ అనారోగ్యానికి గురయ్యారనే వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాజేష్ శర్మ ఈ ప్రచారంపై స్పందిస్తూ అసలు విషయాన్ని వెల్లడించారు. 'ఫౌజీ' షూటింగ్‌లో తనకు ఎలాంటి అనారోగ్య సమస్య రాలేదని ఆయన స్పష్టం చేశారు. అది ముమ్మాటికీ అబద్ధమే. ప్రభాస్ 'ఫౌజీ' సినిమా సెట్స్‌లో నాకు ఏం జరగలేదు. నేను అనారోగ్యానికి గురి కావడం వెనుక ప్రభాస్ కానీ, ఆయన సినిమా యూనిట్ కానీ ఎంత మాత్రం బాధ్యులు కారు. వాళ్లందరూ మంచి వ్యక్తులు అని రాజేష్ శర్మ పేర్కొన్నారు.హైదరాబాద్‌లో షూటింగ్ చేస్తున్న సమయంలో తనకు ఎలాంటి సమస్య ఎదురుకాలేదని ఆయన తెలిపారు. కోల్‌కతాకు వెళ్లిన తర్వాత ఒకట్రెండు రోజులకు మాత్రమే తన ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా మారిందని వివరించారు. తన అనారోగ్యానికి అసలు కారణం విషపురుగు కాటు కాదని రాజేష్ శర్మ వెల్లడించారు. తన కుడి కాలును చాలా కాలంగా ఇబ్బంది పెడుతున్న చర్మ సంబంధిత సమస్య కారణంగా ఇన్‌ఫెక్షన్ వచ్చిందని తెలిపారు.తనకు డయాబెటిస్ ఎక్కువగా ఉండటం, ప్రారంభ దశలో ఆ సమస్యను పెద్దగా పట్టించుకోకపోవడం వల్ల ఇన్‌ఫెక్షన్ మరింత తీవ్రతరం అయిందని ఆయన వివరించారు. దీంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని, అయితే దీనికి 'ఫౌజీ' షూటింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

# మోక్షజ్ఞ బర్త్ డేకి ఫ్యాన్స్‌కి ట్రీట్..



గోపీచంద్ మలినేని దర్శకత్వంలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటిస్తోన్న ఎన్‌బీకే 111 మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. గత కొంతకాలంగా ఎన్‌బీకే 111 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు తాజాగా టైటిల్ ఖరారు చేశారు. బాలయ్య కుమారుడు నందమూరి మోక్షజ్ఞ తేజ పుట్టినరోజును పురస్కరించుకుని టైటిల్‌ను రివీల్ చేశారు. బాలయ్య - గోపీచంద్ మలినేని మూవీకి దాదా అనే టైటిల్‌ను కన్ఫర్మ్ చేస్తూ మేకర్స్ పోస్టర్ విడుదల చేశారు. దీనికి సంబంధించి పోస్ట్ వైరల్ అవుతోంది. వీరశివారెడ్డి వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత నందమూరి బాలకృష్ణ-గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ కావడంతో ఎన్‌బీకే 111పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటి వరకు ఈ సినిమాకు టైటిల్ ఏంటన్నది మాత్రం నిర్మాతలు ప్రకటించలేదు. అయితే అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ.. సెప్టెంబర్ 6వ తేదీన ఎన్‌బీకే 111 టైఏరే.. నాకు గురిపెట్టడానికి ఒంటిలో పొగరు, వేలికి ట్రిగ్గరు ఉంటే సరిపోదు, బుల్లెట్స్‌కి బలుపుండాలి, గన్స్‌కి గట్స్ ఉండాలి అంటూ తన మార్క్ పంచ్ డైలాగ్‌తో అభిమానులను అలరించారు. దాదాలో బాలయ్య సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలయ్యను ఢీకొట్టే పవర్‌ఫుల్ విలన్‌గా హీరో మంచు మనోజ్ కనిపించనున్నారు. మిగిలిన నటీనటుల వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల పెద్దితో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ప్రముఖ నిర్మాత వెంకట సతీశ్ కిలారు తన వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై దాదా సినిమాను నిర్మిస్తున్నారు. బాలయ్య ఫేవరెట్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తుండగా.. కాంతార ఫేమ్ అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. బుర్రా సాయి మాధవ్ తన మార్క్ పంచ్ డైలాగులను రాస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24న దాదా విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు. దాదా సినిమా షూటింగ్ సమయంలో నందమూరి బాలకృష్ణకు గాయం కావడంతో ఆయన ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన కోలుకోవడంతో వచ్చే నెల నుంచి షూటింగ్‌ను తిరిగి ప్రారంభించి.. నాన్‌స్టాప్ షెడ్యూల్స్‌తో శరవేగంగా కంప్లీట్ చేయాలని గోపీచంద్ మలినేని భావిస్తున్నారు. షూటింగ్‌కు 2 నెలలే సమయం ఉండటంతో దానికి తగిన విధంగా షూటింగ్ ప్లాన్ చేస్తున్నారని సినీ వర్గాలు తెలిపాయి.

# ఆదర్శ కుటుంబం వాయిదా

విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ఆదర్శ కుటుంబం'.ఈ కాంబినేషన్ కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, బ్రహ్మాజీ, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అయితే గత కొన్ని రోజులుగా సినిమా రిలీజ్‌పై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వచ్చాయి. అప్‌డేట్స్ ఆలస్యం కావడంతో సినిమా అక్టోబర్ 2న విడుదల కాకపోవచ్చనే ప్రచారం జరిగింది. అక్టోబర్ 16కు వాయిదా పడుతుందనే వార్తలు కూడా వినిపించాయి. దీంతో వెంకీ అభిమానుల్లో సందేహాలు మొదలయ్యాయి.ఈ రూమర్లకు నిర్మాత సూర్యదేవర నాగవంశీ చెక్ పెట్టారు. అప్‌డేట్స్ ఆలస్యమైనందుకు అభిమానులకు క్షమాపణలు చెప్పారు. అదే సమయంలో 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తుందని స్పష్టం చేశారు. గాంధీ జయంతితో పాటు దసరా సెలవులు కూడా కలిసిరావడంతో ఈ రిలీజ్ డేట్ సినిమాకు ప్లస్ అయ్యే అవకాశం ఉంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కావడంతో పండుగ సీజన్‌లో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. సినిమా రిలీజ్‌కు ముందు నెల రోజుల పాటు భారీ ప్రమోషనల్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. దీనికి చాఖ47వీశీత్ష్ర అనే పేరు పెట్టారు. ప్రతి వారం కొత్త కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. నాగవంశీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం వచ్చే వారం ప్రారంభంలో టీజర్ విడుదల కానుంది. రెండో వారంలో ఫస్ట్ సింగిల్ రానుంది. సెప్టెంబర్ చివరి వారంలో థియేట్రికల్ ట్రైలర్ విడుదల చేయనున్నారు. ఇవే కాకుండా ప్రతి వారం ఒక మ్యూజికల్ కంటెంట్‌ను కూడా విడుదల చేయనున్నారు. దీంతో సినిమా రిలీజ్ వరకు సోషల్ మీడియాలో బజ్ కొనసాగించేలా ప్లాన్ చేశారు.




# కథన మాయాజాలాన్ని ఆవిష్కరించే 'స్క్రీన్‌ప్లే మాస్టర్ సుకుమార్

దైన పుస్తకం 'స్క్రీన్‌ప్లే మాస్టర్ సుకుమార్'. డాక్టర్ ప్రవీణ్ యజ్జల రచించిన ఈ గ్రంథం, కేవలం దర్శకుడు సుకుమార్ సినిమాల కథల గురించి కాకుండా ఆ కథల వెనుక ఉన్న బలమైన పునాదులను, ఆయన స్క్రీన్ ప్లే నిర్మాణంలోని మేధస్సును అత్యంత లోతుగా ఆవిష్కరిస్తుంది.పాశ్చాత్య స్క్రీన్ ప్లే సిద్ధాంతకర్తలు రాబర్ట్ మెకీ, జాన్ ట్రూబీ వంటి వారి సూత్రాలను మన నేటివిటీకి, మట్టి వాసనకు సుకుమార్ ఎలా అద్భుతంగా అన్వయించారో ఈ పుస్తకం ఉదాహరణలతో చర్చిస్తుంది. ఆదర్శవంతమైన పాత్రలను కాకుండా, ఆత్మగౌరవ గాయాలున్న సహజమైన మనుషులను సృష్టించి వారి మానసిక సంఘర్షణ ద్వారా కథను నడిపించే సుకుమార్ శైలిని రచయిత ఇందులో అక్షరబద్ధం చేశారు. మేధోపరమైన చిక్కుముడులకు భావోద్వేగాలను జోడించి ఆయన చేసిన ప్రయోగాలు, పల్లెటూరి రాజకీయాలను ప్రపంచ స్థాయి కథన పద్ధతుల్లో మలిచిన తీరును ఈ పుస్తకం కళ్లకు కడుతుందన్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma